క్లుప్తంగా

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

రాచర్ల: మండలంలోని యడవల్లిలో గురువారం ఉదయం 10 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యేలం మురళీకృష్ణ బుధవారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు హాజరవుతారని పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మండలంలోని జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీతో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నేడు మార్కాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం

మార్కాపురం టౌన్: పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలోని వెంకచ్చమ్మ గుడి నుంచి గురువారం ఉదయం 7 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, వార్డు ఇన్‌చార్జి కోఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి తెలిపారు. సాయంత్రం 3.30 గంటలకు 34వ బ్లాక్ 20వ సచివాలయం పరిధిలో కాలేజీ రోడ్డులోని బుల్లెట్ షోరూమ్ వద్ద నుంచి గడప గడప కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు హాజరుకావాలని కోరారు.

వలంటీర్లకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దారవీడు: మండలంలోని పెద్దారవీడు, గొబ్బూరు సచివాలయాల పరిధిలో రెండు వలంటీర్ల పోస్టులకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ నాసరురెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దారవీడులో ఓసీ మహిళ, గొబ్బూరులో బీసీ డి కేటగిరికి చెందిన వారై ఉండాలని, 1.1.2023 నాటికి 18 ఏళ్ల పూర్తిగా నిండాలని, 35 ఏళ్లలోపు, 10వ తరగతి పాసై ఉండాలని, దరఖాస్తు చేసుకునేందుకు చివర 18వ తేదీ, దరఖాస్తులు పరిశీలన 19వ తేదీ, ఇంటర్వ్యూ 20వతేదీ, ఎంపికైన వారికి 21వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు నియామక పత్రం అందిస్తారని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఆర్‌బీకే ఛానల్‌లో రైతులకు సమగ్ర సమాచారం

తాళ్లూరు(ముండ్లమూరు): రైతుభరోసా ఛానెల్ ద్వారా ప్రతి రోజు రైతుల కోసం మెరుగైన ప్రసారాలు చేస్తున్నట్లు వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. మండలంలోని మన్నెపల్లి, దారం వారిపాలెం గ్రామ రైతుభరోసా కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన రైతుల కోసం ఆర్‌బికె ఛానెల్ ప్రసారం చేస్తున్న షెడ్యూల్‌వివరాలనుతెలియజేసే నోటీసు బోర్డులో ఉంచారు. రైతులకు సాగుకు అవసరమైన అన్ని రకాల నూతన సాంకేతిక విధానాలు, పద్ధతుల గురించి చానెల్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. వీఏఏ నాగమల్లేశ్వరీ, రైతులు ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

ముండ్లమూరు: జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన పెద్దరావిపాడు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు దార్ల శ్రీనివాసరావును ఎస్సీ, ఎస్టీ, బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జ్యోతి రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రధానకార్యదర్శి జ్యోతి శ్రీమన్నారాయణ, నాయకులు మంచు హనుమంతరావు, కొమ్మాలపాటి బుజ్జి, బండారు చంటిబాబు పాల్గొన్నారు.

ప్రకాశాన్ని వెనుకబడిన జిల్లాగా ప్రకటించాలి

మార్కాపురం: ప్రకాశం జిల్లాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చి 10 వేల కోట్ల ప్రత్యేక నిధులు విడుదల చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కె.ప్రభాకర్‌రెడ్డి, జిల్లా సభ్యులు జీవీ కొండారెడ్డి, డివిజన్ కార్యదర్శి సోమయ్య కోరారు. బుధవారం రాత్రి మెయిన్ బజారులో సీపీఎం పోరుబాట పాదయాత్రలో భాగంగా బహిరంగ సభ నిర్వహించారు.ఈనెల 23 వరకు జిల్లా వ్యాప్తంగా పర్యటించి రైతులు,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక సీపీఎం నాయకులు హనీఫ్, కె.ఆంజనేయులు, రఫీ, బాలనాగయ్య, రమాదేవి తదితరులు మాట్లాడారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి


కబడ్డీలో తలపడుతున్న విద్యార్థులు


పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ


దర్శిలో రన్నింగ్‌లో తలపడుతున్న విద్యార్థులు


ముండ్లమూరులో పరుగుపందెంలో పాల్గొన్న విద్యార్థులు


దొనకొండలో ఆటలు ఆడుతున్న బాలికల జట్టు


కురిచేడులో నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపికైన వాలీబాల్ జట్టు


తర్లుపాడులో పోటీలను ప్రారంభిస్తున్న హెచ్‌ఎం సుధాకర్


పొదిలిలో ఎంపిక చేసిన క్రీడాకారులతో పీడీ, పీఈటీలు

ముండ్లమూరు: విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఎంఈఓ కె. వెంకటేశ్వర్లు అన్నారు. మండలస్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ బుధవారం స్థానిక హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు సూచనలు, సలహాలు చేశారు. అండర్ 17 బాలికల విభాగంలో కె.సునీత మొదటిస్థానం, యడమకంటి యమునా ద్వితీయస్థానం, కాట్రాజు శాయిమహిత తృతీయ స్థానం సాధించారు. బాలుర విభాగంలో కాకునూరి వంశీ మొదటిస్థానం, ఎనుముల సాయిచరణ్ ద్వితీయస్థానం, నిడిగంటి హేమవర్ధన తృతీయస్థానంలో నిలిచారు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ కోఆర్డినేటర్ జి భవన్నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

దొనకొండ: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పోటీలు ఉల్లాసంగా సాగాయి. మండల స్థాయి నుంచి ఎన్నికైన బాల బాలికలు దర్శి నియోజక వర్గ స్థాయిలో ఆటలు ఆడేందుకు వెళ్తున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు నరసింహారావు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు వీవీ రామాంజనేయులు భోజన వసతి కల్పించారు.

కురిచేడు: మండలస్థాయి స్కూలు గేమ్స్‌ను బుధవారం స్థానిక వైఆర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఈఓలు వస్త్రానాయక్ సీహెచ్ సుబ్బారావు, ప్రధానోపాధ్యాయుడు జీఎస్ఆర్ సాయి ప్రారంభించారు. వాలీబాల్‌లో నియోజకవర్గస్థాయికి ఎంపిక చేశారు. ఉపాధ్యాయుడు యూ అంకయ్య, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

దర్శి: స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఆటల పోటీలు బుధవారంతో ముగిశాయి. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను నియోజక వర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ మండలకో ఆర్డినేటర్ సాంబశివయ్య, పీడీలు సోము అంజిరెడ్డి, అనీల్, నరశింహారావు, కొండలు, ప్రతాప్, మాలకొండయ్య, దీనమ్మ పాల్గొన్నారు. గురువారం నియోజకవర్గస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ కోఆర్డినేటర్ సోము అంజిరెడ్డి తెలిపారు.

అర్ధవీడు (కంభం): విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడంతో మానసికంగా దృఢంగా ఉంటారని ఎంపీపీ వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ అన్నారు. స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడల పోటీలను వారు ముఖ్య అతిథులుగా హాజరై బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్రీడల్లో ప్రావీణ్యం పొందితే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తి చాటాలని కోరారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హోరా హోరీగా ఆటల పోటీలు

బేస్తవారిపేట: స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్ ఆవరణలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఆటల పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. అండర్-17 బాలురు, బాలికల విభాగంలో షాట్‌పుట్‌లో టి.విజయ్‌కుమార్, ఆర్.అమృత వర్షిణి, డిస్కస్‌త్రోలో టి.విజయకుమార్, అమృత వర్షిణి, జావలీన్ త్రోలో పి.అశోక్, ఎల్.రసూల్‌కుమారి, 100 మీటర్ల పరుగు పందెంలో డి.కరిముల్లా, షేక్ సూరియానా, హై జంప్‌లో కె.తేజశ్విని, డి.అల్లామాలిక్, 800 మీ రన్నింగ్‌లో బి.రవీంద్ర, డి.నాగలక్ష్మి, 400 మీ. విభాగంలో బి.రవీంద్ర, కె.తేజశ్వినిలు మొదటి స్థానంలో నిలిచారు. ప్రతిభ కనపరిచిన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

తర్లుపాడు: విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని స్థానిక జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం సుధాకర్ సూచించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తర్లుపాడు జెడ్పీ హైస్కూల్లో మండల స్థాయి ఎంపిక పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో వాలీబాల్, త్రోబాల్, ఫుట్‌బాల్, బాలబ్యాడ్మింటన్, అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నియోజక వర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని చెప్పారు. మండల కోఆర్డినేటర్‌గా పీఈటీ సీహెచ్ నాయుడు వ్యవహరించారు. పీఈటీలు వి.వెంకటేశ్వర్లు, రాజశేఖర్, అచ్చయ్య, సుబ్బలక్ష్మి, కాశీశ్వరీ, స్వామికుమార్ పాల్గొన్నారు.

పొదిలి: స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రెండు రోజులుగా క్రీడాకారుల ఎంపికకు అథ్లెటిక్స్, ఆటల పోటీలు జరిగాయి. కేజీబీవీతో పాటు, ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. వీరిలో ప్రతి విభాగంలో ఇద్దరు క్రీడాకారులను నియోజకవర్గ స్థాయి పోటీలకు పంపిస్తారు. అథ్లెటిక్స్, బాల్‌బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, లాంగ్ జంప్, షాట్‌పుట్ తదితర క్రీడల్లో అండర్-14, అండర్-17 విభాగాల్లో క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపిక పోటీలను పీడీలు ఓ.షకీల, ప్రసాద్, అరుంధతి, ఉమామహేశ్వరి, కసు్మర్, పీఈటీలు స్టీఫెన్, రాజన్, నాయుడు పర్యవేక్షించారు.

వైఎస్సార్ పింఛన్ల పంపిణీ


నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ రాజయ్య


పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ గుడ్డెపోగు రమేష్


గొల్లపల్లిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, సర్పంచ్


లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న వెంకట రంగారెడ్డి

పెద్దారవీడు: మండలంలోని సుంకేసుల సచివాలయంలో వైఎస్సార్ పింఛన్లు 24 మంది లబ్ధిదారులకు సర్పంచ్ గుగ్గెపోగు రమేష్ బుధవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనను చూసి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అవ్వా తాతాలతో పాటు దివ్యాంగులకు ఏ కష్టం లేకుండా ఒకటో తేదీన తెల్లవారు జామున వలంటీర్ల ద్వారా పింఛన్ అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని కొనియాడారు. సచివాలయ వార్డు మెంబర్ మండ్లా పెద్ద గాలిమ్, వెల్ఫేర్ అసిస్టెంట్ కొర్ర శ్రీనునాయక్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ వేళపోగు పురుషోత్తం, వలంటీర్లు పాల్గొటన్నారు.

బేస్తవారిపేట: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని జెడ్పీటీసీ బీవీ రాజయ్య అన్నారు. బుధవారం మండలంలోని పెద్ద ఓబినేనిపల్లె సచివాలయంలో నూతనంగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. కుల, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులకు పథకాలు ఇంటి వద్దకే వెళ్లి అందిస్తున్నామన్నారు. గతంలో పింఛన్‌లు రావాలంటే నాయకుల ఇంటి చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. సర్పంచ్ ఆదిలక్ష్మమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వెన్నా వెంకట లక్ష్మమ్మ, మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య, వైఎస్సార్ సీపీ నాయకుడు వెన్నా భాస్కర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులకు పింఛన్లు

త్రిపురాంతకం: ప్రభుత్వం పార్టీలకతీతంగా అర్హులకు పింఛన్లు మంజూరు చేసిందని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గొల్లపల్లి సచివాలయం వద్ద నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు 540 పింఛన్లు మంజూరు చేసినట్లు వివరించారు. ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ ఓబులురెడ్డి తిరుమలయ్య, ఎంపీటీసీ ఏసేబు, మాజీ సర్పంచ్‌లు రాజయ్య, గురవయ్య, రంగనాయకులు, తిరుపతయ్య, ఉమామహేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రమణయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

15 మందికి నూతన పింఛన్లు పంపిణీ

మార్కాపురం రూరల్: మార్కాపురం మండలంలోని ఇడుపూరు సచివాలయ పరిధిలోని దరిమడుగు గ్రామంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు, సచివాలయ కన్వీనర్ జవ్వాజి వెంకట రంగారెడ్డి చేతుల మీదుగా 15 మందికి నూతన పింఛన్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పింఛన్ల కోసం అధికారుల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సిన పనిలేకుండా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకే పింఛన్లు అందేలా సీఎం జగనన్న చర్యలు తీసుకున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నేరుగా ఇంటివద్దకే వచ్చి పింఛన్లు అందజేస్తున్న ప్రభుత్వం వైఎస్సార్ సీపీ మాత్రమేనన్నారు. కార్యక్రమంలో జివ్వాజి లోకనాథ్ రెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ రాధాకృష్ణ, వలంటీర్లు పాల్గొన్నారు.

పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


స్కావెంజర్లకు శానిటరీ ఐటమ్స్ పంపిణీ చేస్తున్న ఎంఈవో

యర్రగొండపాలెం: పాఠశాలలతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంఈవో పి.ఆంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు శానిటరీ మెటీరియల్‌ను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్కావెంజర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అందచేసిన సానిటరీ ఐటమ్స్‌ను సక్రమంగా సద్వినియోగం చేయాలని, పాఠశాల ఆవరణలో కలుపు మొక్కలు తొలగించి మంచి మొక్కలు నాటుకొని పచ్చదనానికి పాటుపడాలన్నారు. స్కావెంజర్లు ప్రభుత్వం పంపిణీ చేసిన గ్రీన్ జాకెట్లు ధరించి పాఠశాలకు రావాలని సూచించారు. బండలు తుడిచే కర్రలు, డస్ట్‌బిన్‌లు, ప్లాస్టిక్ బకెట్‌లు, మగ్గులు, స్ప్రే బాటిళ్లు పంపిణీ చేశారు. హెచ్‌ఎంలు సీహెచ్ విన్సెంట్, ప్రభాకర్, టి.కోటేశ్వరరావు, జీవీఎల్ఎస్ మూర్తి, బి.ఎల్లయ్య పాల్గొన్నారు.

రోప్ స్కిప్పింగ్ పోటీలకు పెద్దదోర్నాల విద్యార్థులు


పోటీలకు ఎంపికైన విద్యార్థులు

పెద్దదోర్నాల: జాతీయ స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు స్థానిక ప్రభుత్వ ఉన్నత విద్యార్థులు ఎంపిక కావటంపై ప్రధానోపాధ్యాయుడు నారాయణ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 9,10 తేదీల్లో తెనాలి ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన గోపీనాయక్, విజయలక్ష్మి, మల్లేశ్వర్‌నాయక్, ఖాజాబీలు ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. సెప్టెంబర్ 15,16,17 తేదీల్లో తెనాలిలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో వీరు ఎంపికైనట్లు పేర్కొన్నారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి, స్టాఫ్ సెక్రటరీ నాగమూర్తి, యోగా మాస్టర్లు మహేశ్వరరెడ్డి, ప్రేమ్‌చంద్, అయూబ్, వెంకటేశ్వర్లు, రామానాయక్, హెచ్ రామానాయక్‌లు అభినందించారు.

ఆర్టీసీ సంఘాలకు ప్రభుత్వ గుర్తింపుపై హర్షం


మార్కాపురంలో ధన్యవాదాలు తెలుపుతున్న ఎన్ఎంయూ నాయకులు


మార్కాపురంలో హర్షం వ్యక్తం చేస్తున్న ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు


పొదిలిలో బాణసంచా కాలుస్తున్న యూనియన్ నాయకులు


పొదిలిలో హర్షం వ్యక్తం చేస్తున్న యూనియన్ నాయకులు

మార్కాపురం టౌన్/పొదిలి: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంట్(ఆర్‌టీసీ)లోని వివిధ యూనియన్లను ప్రభుత్వం గుర్తించినందుకు ఎంప్లాయీస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్ల నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ఆర్టీసీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. డిపో వద్ద ఎంప్లాయీస్ యూనియన్, ఎన్ఎమ్‌యూ ఆధ్వర్యంలో బుధవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ప్రభుత్వం తమ యూనియన్లను గుర్తించడంపై హర్షం వ్యక్తం చేశారు. స్వీట్లు పంచుకుని, బాణాసంచా కాల్చారు. కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎస్‌వీఎస్ శాస్త్రి, జనార్ధనరావు, శేఖర్‌నాయుడు, వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, రహమత్, నానీ, రాజేష్, ఎన్ఎంయూ నాయకులు కాశయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పొదిలి ఆర్టీసీ డిపో వద్ద ఎంప్లాయిస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. డిపో ఆవరణలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి తొలుత ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారని, తాజాగా ఉద్యోగ సంఘాలకు గుర్తింపు ఇవ్వడం శుభ పరిణామమన్నారు. సీఎంతోపాటు ఆర్టీసీ ఎండీకి కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయురాలు మహబూబీని సన్మానిస్తున్న సర్పంచ్, ఎంఈఓ-2, ఉపాధ్యాయులు

తర్లుపాడు: మండలంలోని చెరువుకిందపల్లి జనరల్, ఎస్సీ కాలనీ పాఠశాలల్లో పనిచేస్తున్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు రఫీ, రమణారెడ్డిని సర్పంచ్ పెద్దమస్తాన్ బుధవారం ఘనంగా సన్మానించారు. మండల స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న మహబూబీని సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 ఎ.సుబ్బారావు, పీఎంసీ చైర్మన్ సీహెచ్ రమేష్, విజయశేఖర్, వైఎస్సార్ సీపీ నాయకులు నూనె కోటిరెడ్డి, కె.మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఎంఈఓ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్జేడీ


సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్జేడీ సుబ్బారావు

కంభం: స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయాన్ని బుధవారం సాయంత్రం ఆర్జేడీ వీఎస్ సుబ్బారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని పాఠశాలల ప్రగతి, నాడు-నేడు అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. విద్యార్థుల స్థూల నమోదు నిష్పత్తి, స్కూల్ డ్రాపౌట్స్, సిస్టం డ్రాపౌట్స్ తదితర వివరాలపై ఆరా తీశారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో ఆయా విభాగాల్లో వీర్ గాథ 0.3 రిజిస్ట్రేషన్ ప్రక్రియలు పూర్తి చేయాలని సూచించారు. డీవైఈఓ చంద్రమౌళీశ్వర్, ఎంఈఓలు మాల్యాద్రి, శర్వాణి, సీఆర్పీలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

పొదిలి: పొదిలి ఆర్టీసీ డిపో పరిధిలో గురువారం ఉదయం 11 గంటలకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ జె.సుందరరావు తెలిపారు. డిపో పరిధిలోని 6 మండలాల ప్రజలు, ప్రయాణికులు వారి సలహాలు, సూచనలు తెలియజేసేందుకు 99592 25700 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

మంత్రి సొంత నిధులతో ముళ్లచెట్ల తొలగింపు


ముళ్లచెట్లను తొలగిస్తున్న జేసీబీ

యర్రగొండపాలెం: రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తన సొంత నిధులతో బుధవారం చెర్లో తండా రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల చెట్లను తొలగించే విధంగా చర్యలు తీసుకున్నారు. యర్రగొండపాలెం పంచాయతీ పరిధి చెర్లో తండా రోడ్డు ముళ్లచెట్లతో మూసుకొని పోవడంతో రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ తండా వాసులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన జేసీబీ పంపించి రోడ్డును క్లియర్ చేయించారు. తమ బాధలు తెలుసుకొని ముళ్ల చెట్లను తొలగించే విధంగా చర్యలు తీసుకున్న మంత్రికి ఆ తండా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాములు నాయక్, వీరయ్య, చిన్న మంత్రునాయక్, యోగే నాయక్, కాశీనాయక్, మల్లయ్య పాల్గొన్నారు.

ఎంపీడీఓ బాధ్యతల స్వీకరణ

కురిచేడు: ఎంపీడీఓగా బి.శంకరరావుకు పూర్తి అదనపు బాధ్యతలు ఇస్తూ జిల్లా పరిషత్ సీఈఓ జాలిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా అదనపు బాధ్యతలు చేపట్టిన దొనకొండ వసంతరావు నాయక్‌కు దొనకొండకు పరిమితం చేస్తూ కురిచేడుకు శంకరరావుకు బాధ్యతలు అప్పగించారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

లైసెన్స్ లేకుంటే చర్యలు


షేడ్‌నెట్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గోపీచంద్

బేస్తవారిపేట: లైసెన్స్ లేకుండా నర్సరీలు ఏర్పాటు చేసుకుంటే చర్యలు తప్పవని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి వై.గోపీచంద్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని చెట్టిచర్ల, పందిళ్లపల్లె, పీవీ పురం గ్రామాల్లో షేడ్‌నెట్ నర్సరీలను, పందిళ్లపల్లెలో ఆరోమా మిషన్‌లో భాగంగా రైతు ఏర్పాటు చేసుకున్న డిస్టిలేషన్ యూనిట్ తనిఖీ చేశారు. ఆరోమా మొక్కల నుంచి తైలం తీసే పద్ధతి, తైలంలో నాణ్యతను పరిశీలించే విధానంపై అవగాహన కల్పించారు. పీవీ పురంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల వారు ఏర్పాటు చేసుకున్న కలెక్షన్ సెంటర్‌ను పరిశీలించారు. కోల్డ్ రూమ్, కలక్షన్ సెంటర్ గదుల ఏర్పాటుకు 75 శాతం సబ్సిడీ ప్రభుత్వం ఇవ్వనునన్నట్లు పేర్కొన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణ, ఉద్యానవనశాఖ అధికారి శ్వేత పాల్గొన్నారు.